ChimataMusic.com
Patha Patala Parnasala

# ఇది మల్లెల వేళయనీ.. ఇది వెన్నెల మాసమనీ

చిత్రం: సుఖ దుఃఖాలు (1968)

పాడినవారు: సుశీల

సంగీతం: ఎస్.పి. కోదండపాణి

గీత రచయిత: దేవులపల్లి కృష్ణశాస్త్రి

---

పల్లవి:

ఓ ఒఓఓఓ ఓ.. ఓఓఓఓ ఓ.. ఓ ఓ ఓ ఓఓఓ ఓ

ఇది మల్లెల వేళయనీ.. ఇది వెన్నెల మాసమనీ

తొందరపడి ఒక కోయిల.. ముందే కూసిందీ.. విందులు చేసిందీ

చరణం 1:

కసిరే ఎండలు కాల్చునని.. ముసిరే ఎండలు ముంచునని

ఇక కసిరే ఎండలు కాల్చునని.. మరి ముసిరే ఎండలు ముంచునని

ChimataMusic.com
Patha Patala Parnasala

ఎరుగని కోయిల ఎగిరిందీ.. ఎరుగని కోయిల ఎగిరిందీ

విరిగిన రెక్కల ఒరిగింది.. నేలకు ఒరిగింది

ఇది మల్లెల వేళయనీ.. ఇది వెన్నెల మాసమనీ

తొందరపడి ఒక కోయిల.. ముందే కూసిందీ.. విందులు చేసిందీ

చరణం 2:

మరచిపోయేది మానవ హృదయం.. కరుణ కలిగేది చల్లని దైవం

మరచిపోయేది మానవ హృదయం.. కరుణ కలిగేది చల్లని దైవం

వాడే లతకు ఎదురై వచ్చు వాడని వసంతమాసం..

వసివాడని కుసుమ విలాసం

ఇది మల్లెల వేళయనీ.. ఇది వెన్నెల మాసమనీ
తొందరపడి ఒక కోయిల.. ముందే కూసిందీ.. విందులు చేసిందీ

<u>చరణం 3:</u>

ద్వారానికి తారామణి హారం.. హారతి వెన్నెల కర్పూరం
ద్వారానికి తారామణి హారం.. హారతి వెన్నెల కర్పూరం

మోసం ద్వేషం లేని సీమలో.. మోసం ద్వేషం లేని సీమలో
మొగసాల నిలిచెనీ మందారం

ఇది మల్లెల వేళయనీ.. ఇది వెన్నెల మాసమనీ
తొందరపడి ఒక కోయిల.. ముందే కూసిందీ.. విందులు చేసిందీ

ఓ ఓ ఒఒఓ.. ఓహో ఓఓఓ ఓ

ChimataMusic.com
Patha Patala Parnasala